## జములమ్మ ఆలయంలో మొక్కులు చెల్లించుకున్న కౌన్సిలర్



అమ్మవారికి పూజలు చేస్తున్న కౌన్సిలర్ గీతమ్మ

గద్వాల రూరల్, డిసెంబర్ 8: ఎమ్మెల్యేగా బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి రెండోసారి విజయం సాధించి గద్వాల గడ్డపై గులాబీ జెండా ఎగరేసిన సందర్భంగా పట్టణంలోని 3వ వార్డు కౌన్సిలర్ గీతమ్మ జములమ్మ ఆలయంలో మొక్కులు చెల్లించుకున్నారు. శుక్రవారం ఆమె అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి 101 టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు నాగులుయాదవ్, బీఆర్‌ఎస్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాళికాదేవికి విశేష పూజలు



అమ్మవారికి హారతి ఇస్తున్న అర్చకుడు

అయిజ, డిసెంబర్ 8 : పట్టణంలోని తూంకుంట రహదారిలో కొలువు దీరిన కాళికాదేవికి శుక్రవారం భక్తులు విశేష పూజలు నిర్వహించారు. ఆలయాన్ని పునర్నిర్మించి గత నెల 24న విగ్రహాన్ని ప్రతిష్టించిన సందర్భంగా శుక్రవారం అమ్మవారి మూలవిరాట్‌ను ప్రత్యేకంగా అలంకరించి అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని అర్చనలు, పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరుగా నమోదు చేసుకోండి

అయిజ, డిసెంబర్ 8 : 2024, జనవరి 1 నాటికి 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ జనవరి 5వ తేదీ లోగా ఓటరుగా నమోదు చేసుకోవాలని తాసీల్దార్ సాహెదా బేగం శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల జాబితా సవరణకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల మార్పు, చేర్పుల కోసం ఈ నెల 20 నుంచి జనవరి 5 వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. జనవరి 6న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటన, జనవరి 8న తుది ఓటర్ల జాబితా ప్రక టించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని మండల, పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పత్తి, రైస్ మిల్లులో తనిఖీలు

అయిజ, డిసెంబర్ 8 : పట్టణంలోని పత్తి జిన్నింగ్, రైస్ మిల్లుల్లో శుక్రవారం మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ, కార్మిక, పోలీస్‌శాఖ అధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల కార్మికులను పనిలో పెట్టుకున్నారనే సమాచారంతో తనిఖీలు నిర్వహించామన్నారు. ఓ జిన్నింగ్ మిల్లులో బాలికను గుర్తించి, సీడబ్ల్యూసీ ఎదుట హాజరు పర్చినట్లు జిల్లా బాలల సంరక్షణ విభాగం ఓఆర్‌డబ్ల్యూ లక్ష్మిదేవి తెలిపారు. బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్‌లైన్ సిబ్బంది లక్ష్మి, కానిస్టేబుల్స్ హన్మంతు, శేషన్న తదితరులు పాల్గొన్నారు.

## గణితంపై భయాన్ని పోగొట్టాలి

అయిజ, డిసెంబర్ 8 : విద్యార్థుల్లో గణితంపై ఉన్న భయాన్ని పోగొట్టేలా మెళుకువలతో బోధించాలని మండల నోడల్ అధికారి రాముడు ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం మండలంలోని మేడికొండ జెడ్పీహెచ్‌ఎస్‌లో అయిజ, వడ్డేపల్లి, రాజోళి మండలాల గణిత ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎన్‌వో మాట్లాడుతూ గణిత బోధనలో అవసరమైన మెటీరియల్ ఉపయోగించి విద్యార్థులకు బోధించాలన్నారు. వెనుకబడ్డ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి సులువైన పద్ధతిలో బోధించి, గణితంపై భయం పోగొట్టి మక్కువ పెంచాలన్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం కర్రెప్ప, కార్యదర్శి నాగరాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దు

మల్దకల్, డిసెంబర్ 8 : విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దని ఎంపీడీవో కృష్ణయ్య పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. శనివారం తన కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో గ్రామ ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. పల్లెల్లో పారిశుధ్య పరంగ, మౌలిక వసతుల కల్పనలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. త్వరలో జరుగబోయే సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి ఓటరు జాబితా సరి చూసుకోవాలన్నారు.

# భక్త జన సందోహం

- అలంపూర్ ఆలయాలకు పోటెత్తిన భక్తులు
- శివ నామస్మరణతో పులకించిన జోగుళాంబ క్షేత్రం



కార్తిక మాస పూజలకు ముస్తాబైన శివాలయం

అలంపూర్, డిసెంబర్ 8: కార్తీక మాసం చివరి శుక్రవారం పురస్కరించుకుని అలంపూరులోని ప్రముఖ శైవ క్షేత్రమైన జోగుళాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ఆలయాల సమీపంలోని తుంగభద్రా నదిలో భక్తులు స్నానాలు ఆచరించి జోగు ళాంబ దేవి, బాలబ్రహ్మేశ్వర స్వామికి అర్చనలు, అభిషేకాలు, ప్రత్యేక పూజ లు చేశారు. అనంతరం ఆలయ పరిసరాల్లో కార్తీక దీపాలు వెలిగించారు. ఈ సందర్భంగా భక్తుల శివనామస్మరణతో ఆలయ పరిసరాలు పులకరించి పోయాయి. జోగుళాంబ దేవి, బాలబ్రహ్మేశ్వర స్వామి దర్శన అనంతరం భక్తులు కుటుంబ సభ్యులతో కలిసి వన భోజనాలు చేశారు. అదేవిధంగా జోగుళాంబ ఆలయం యాగశాలలో అర్చకులు చండీ హోమం నిర్వహించారు. ఆలయ ఈవో పురేందర్‌కుమార్ భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు.



జోగుళాంబ దేవిని దర్శించుకుంటున్న భక్తులు

## యువత చెడుదారులు పట్టొద్దు

- జిల్లా న్యాయమూర్తి కవితాదేవి



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి గంట కవితాదేవి

గద్వాల అర్బన్, డిసెంబర్ 8 : యువత చెడు వ్యసనాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని జిల్లా న్యాయ సేవా దికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి గంట కవితాదేవి పేర్కొన్నారు. మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవాదికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని జ్ఞానప్రభ జూనియర్ కళాశాలలో న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు నిర్వ హించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటి నుంచే తమ భవిష్యత్‌కు మంచి పునాధులు వేసుకోవాలన్నారు. విద్యార్థులు తమ హక్కులు,బాధ్యతలు తెలుసుకొని సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో న్యాయవాది లక్ష్మణ్, కళాశాల ప్రిన్సిపాల్ రవి శంకర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు అయ్యప్పస్వామి మహా పడిపూజ

అయిజ, డిసెంబర్ 8 : పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం మహాపడిపూజ నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ శుక్రవారం ప్రకటనలో తెలిపింది. సాయంత్రం 6గంటలకు స్వామి వారి సన్నిధిలో నిర్వహించనున్న మెట్లపూజకు అయ్యప్ప భక్తులు అశేష సంఖ్యలో తరలివచ్చి స్వామి కృపకు పాత్రు లు కావాలని కోరారు.

## జాతీయ స్థాయిలో విద్యార్థిని ప్రతిభ

అయిజ, డిసెంబర్ 8: డెహ్రాడూన్‌లో జరిగిన జాతీయస్థాయి తైక్వాండో సబ్ జూనియర్ చాంపియన్ షిప్ టోర్నీలో పట్టణంలోని లయోలా పాఠశాల విద్యార్థిని సాయికావ్య ప్రతిభ కనబర్చి బ్రాంజ్ మెడల్ సాధించింది. శుక్రవారం కరస్పాండెంట్ సన్నీ, తైక్వాండో కోచ్ సుధీర్‌కుమార్, పీఈటీ క్రాంతి సాయి కావ్యను అభినందించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

- డీవైఎస్‌వో బీ.ఎస్.ఆనంద్

గద్వాలటౌన్, డిసెంబర్ 8: పోటీల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని డీవైఎస్‌వో బీ.ఎస్.ఆనంద్ క్రీడాకారులకు సూచించారు. జిల్లా కేంద్రంలోని ఇండోర్, సోమనాద్రి స్టేడియంలో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో నాలుగు రోజులు నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు శుక్రవారం ముగిసాయి. ఫైనల్‌లో రంగారెడ్డి, ఖమ్మం జిల్లాల జట్లు పోటీపడగా రంగారెడ్డి జట్టు విజయం సాధించింది. రెండో స్థానంలో ఖమ్మం జట్టు, మూడో స్థానంలో అదిలాబాద్ జట్టు నిలచింది. అనంతరం నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడాకారులు ఓటమిని విజయానికి నాందిగా స్వీకరించాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ కార్యదర్శి జితేందర్, శ్రీనివాసులు, సుధాకర్‌రెడ్డి, బీసన్న, కృష్ణయ్య, నర్సింహరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో గడ్డి ట్రాక్టర్ దగ్ధం

గట్టు, డిసెంబర్ 8 : విద్యుత్ తీగలు తగిలి గడ్డితో సహా ట్రాక్టర్ దగ్ధమైన ఘటన మండలంలోని మాచర్ల శివారు నెట్టంపాడు కాలువ వద్ద శుక్రవారం చోటుచేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం..అయిజ మండలం ఎక్లాస్‌పురంకు చెందిన రైతు మాచర్ల శివారులో పశుగ్రాసం ఖరీదు చేసి గంగిమాన్‌దొడ్డికి చెందిన నర్సింహులు ట్రాక్టర్‌లో తరలిస్తుండగా మాచర్ల శివారులోని నెట్టంపాడు కాలువ దగ్గర వస్తుండగా ట్రాక్టర్ పైభాగాన ఉన్న గడ్డికి విద్యుత్ తీగలు తాకి మంటలు వ్యాపించాయి. వెంటనే మంటలు చుట్టూ వ్యాపించి ట్రాక్టర్ క్షణాల్లోనే దగ్ధమైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పారు. అప్పటికే గడ్డితో సహా ట్రాక్టర్ పూర్తిగా దగ్ధమైంది. కాగా ట్రాక్టర్ విలువ రూ.8.50, లక్షలు ఉంటుందని యజమాని తెలిపారు.


**మిస్సింగ్ సర్టిఫికెట్స్**

నా క్లయింటు అయిన KADUMAROLLA SHIREESHA D/o KADUMAROLLA VENKATESHWAR REDDY, Age: 25 years, Occ: Student, R/o H.No. 2-69, Boyageri, Marikal (V) & (Mdl.), నారాయణపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం. 5 రోజుల క్రితం మరికల్ నుండి జడ్చర్లకు ప్రయాణం చేసే సమయంలో మరికల్ బస్‌స్టాండ్‌లో నా క్లయింటు యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్స్ Retd. No. 1341114992, March - 2023 APSWKGBV Girls Danwada SSC Memo & Inter memos చేజార్చుకున్నాను.ఎవరికైన దొరికనచో ఈ నెంబర్లకు సంప్రదించగలరు.

Cell:7095658635
9705835362

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314474

**PLOT FOR SALE**

★ EMI Plots in Jadcherla, MUDA Approved Layout గజం: రూ. 8,000/-లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో, రూ. 10,000/-కే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి||. 7780483434.
NT-314453

**WANTED**

★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-314356-All

**KIDNY STONES**

★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం||, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794